# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

## ఓటు హక్కును వినియోగించుకున్న ప్రజలు, ప్రముఖులు

కేపీహెచ్‌బీ కాలనీ/బాలానగర్ నవంబర్ 30 : కూకట్‌పల్లి నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. నియోజకవర్గం పరిధిలోని 418 పోలింగ్ కేంద్రాలలో ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన పోలింగ్ ప్రక్రియలో వృద్ధులు, యువకులు, మహిళలు పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తల్లి సక్కుబాయి ఆశీర్వాదం తీసుకున్న తర్వాత ఉదయాన్నే శేషాద్రినగర్ కమ్యూనిటీ హాల్‌లోని పోలింగ్ బూత్‌లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఓటు హక్కును వినియోగించుకున్నారు. కూకట్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్‌కుమార్ ఓటు హక్కును వినియోగించుకోగా.. కేపీహెచ్‌బీ కాలనీ 9వ ఫేజ్‌లోని మహిళా మండలి భవనంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు, మూసాపేటలో కార్పొరేటర్ శిరీషాబాబూరావు, కూకట్‌పల్లి శేషాద్రినగర్‌లో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, కేపీహెచ్‌బీ కాలనీ 7వ ఫేజ్‌లో సినీ నటుడు రాజేంద్రప్రసాద్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద రాజకీయ పార్టీల నేతల హడావిడి, ఓటర్ల సందడి నెలకొంది. తొలిసారి ఓటు హక్కును వి ని యో గి ం చు న్న యువతీ యువకులు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు పరుగులు తీశారు. నియోజకవర్గం పరిధిలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకపోవడంతో ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది.


ఓల్డ్‌బోయిన్‌పల్లి హెచ్‌ఏఎల్ పార్క్ వద్ద గల ఎస్‌ఆర్‌డీజీ స్కూల్ వద్ద ఓటు వేసేందుకు వేచి ఉన్న ఓటర్లు

**పారిశ్రామికవాడలో ప్రశాంతంగా పోలింగ్**

బాలానగర్ పారిశ్రామికవాడ( బాలానగర్, ఫతేనగర్, ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్)లో ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. ఎక్కడ అవాంచనీయ సంఘటనలు జరుగకుండ పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైనప్పటినుంచి సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసే వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఎన్నికల బరిలో అభ్యర్థులు మాధవరం కృష్ణారావు, కాంగ్రెస్ అభ్యర్థి బండిరమేశ్, జనసేన, బీజేపీ, టీడీపీలు బలపరిచిన ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్‌లు పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని అడిగితెలుసుకున్నారు. ఫతేనగర్ డివిజన్‌లోని భగత్‌సింగ్‌పార్క్‌లోని 146 వ పోలింగ్ బూత్‌లో రెండు గంటలపాటు ఈవీఎం మొరాయించింది.


కూకట్‌పల్లి శేషాద్రినగర్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు


కూకట్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్‌కుమార్


మూసాపేటలో ఓటు హక్కును వినియోగించుకున్న కార్పొరేటర్ పగుడాల శిరీషాబాబూరావు


ఓటు హక్కును వినియోగించుకున్న బాలానగర్ కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి దంపతులు


కేపీహెచ్‌బీ కాలనీ శ్రీలాప్రైడ్ పార్క్ ప్రైడ్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న మహిళలు


కేపీహెచ్‌బీ కాలనీ 9వ ఫేజ్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు


కూకట్‌పల్లిలో ఓటు హక్కును వినియోగించుకున్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ


ఓటు హక్కు వినియోగించుకున్న కార్పొరేటర్ కార్పొరేటర్ నర్సింహయాదవ్


ఓటు హక్కు వినియోగించుకున్న కార్పొరేటర్ సతీశ్‌గౌడ్


కూకట్‌పల్లిలో తల్లి సక్కుబాయి ఆశీర్వాదం తీసుకుంటున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు


మలేషియన్ టౌన్‌షిప్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత శోభరాజు నందకుమార్ దంపతులు


ఓటు వేయడానికి క్యూలో నిలబడ్డ ఓటర్లు


కేపీహెచ్‌బీ కాలనీలో ఓటు హక్కును వినియోగించుకున్న 88 ఏండ్ల వృద్ధుడు ఉప్పల గోపాల్‌రావు

# ఓటర్లకు కృతజ్ఞతలు

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు



కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 30 : కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లందరికీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల తేదీనుంచి పోలింగ్ ప్రక్రియ ముగిసేవరకు బీఆర్ఎస్ గెలుపు కోసం కష్టపడి పనిచేసిన కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ కమిటీల సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 3న వెలువడే ఫలితాల్లో బీఆర్ఎస్ పార్టీయే అత్యధిక స్థానాల్లో విజయం సాధించి అధికారంలోకి రావడం ఖాయమని.. అధినేత సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. కూకట్‌పల్లిలో సైతం బీఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందని.. ఓట్లేసి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు.

# కూకట్‌పల్లిలో 53.96 శాతం పోలింగ్

- మొత్తం ఓటర్లు 4,63,684
- పోలైన ఓట్లు మొత్తం 2,50,287


బాలానగర్‌లో వార్డు కార్యాలయం పోలింగ్ స్టేషన్ వద్ద ఓటు వేసేందుకు వేచి ఉన్న ఓటర్లు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 30 : కూకట్‌పల్లి నియోజకవర్గంలో పోలింగ్ శాతం 53.96 గా నమోదైంది. కూకట్‌పల్లి నియోజకవర్గంలో తుది ఓటరు జాబితా ప్రకారం 4,63,684 మంది ఓటర్లు ఉండగా.. 2,42,832 మంది పురుషులు, 2,20,909 మంది స్త్రీలు, 123 మంది ఇతరులు ఉన్నారు. గురువారం జరిగిన పోలింగ్ ప్రక్రియలో మొత్తంగా 2,50,287 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో పురుషులు 1,29,880 మంది, మహిళలు1,20,391 మంది, 16 మంది ఇతరులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

2018లో జరిగిన ఎన్నికల్లో 57.72 శాతం ఓటింగ్ నమోదు కాగా ఈ ఎన్నికల్లో కేవలం 53.96 ఓటింగ్ శాతం నమోదైంది. గత ఎన్నికల ఓటరు జాబితా కంటే ఈసారి ఓటరు జాబితాలో సుమారు లక్ష ఓటర్లు పెరిగినప్పటికీ పోలింగ్ శాతం చాలా తక్కువగా నమోదైంది. పోలింగ్‌కేంద్రాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఓటర్లు బద్ధకించారు. వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ఆయా వర్గాల ప్రజలు సెలవు రోజులుగా భావించి ఎంజాయ్ చేయడానికే ప్రాధాన్యతనిచ్చినట్లు తెలుస్తుంది.

**ప్రశాంతంగా ఎన్నికలు..**

కూకట్‌పల్లి నియోజకవర్గంలో 418 కేంద్రాలలో ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కాగా అక్కడక్కడా ఈవీఎంలు మొరాయించాయి. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ఈవీఎంలను మార్చి ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఓటర్ల నుంచి స్పందన అంతంతమాత్రంగానే కనిపించింది. కొన్నిచోట్ల స్థానికంగా నివసిస్తున్న వారి ఓట్లు జాబితాలో లేకపోవడంతో నిరాశగా వెనుదిరిగారు. ఓటరు జాబితాలో పేరుఉన్న ఓటర్లు ఇంటినుంచి బయటికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆసక్తి చూపకపోవడంతో ఓటింగ్ శాతం తగ్గినట్లు తెలుస్తుంది. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పకడ్బందీగా విధులను నిర్వహించడంతో ప్రశాంతంగా ఎన్నికలు ముగిశాయి.

**ఈనెల 3న తేలనున్న అభ్యర్థుల భవితవ్యం..**

ఈనెల 3న బరిలో నిలిచిన అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. నియోజకవర్గంలో 24 మంది బరిలో నిలువగా ప్రధానంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేశ్, జనసేన పార్టీ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ ల మధ్యే పోటీ ఉండనుంది. ఆయా ప్రాంతాల్లో పోలింగ్ సరళిని పరిశీలిస్తే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు భారీ మెజార్టీతో విజయం సాధించే అవకాశముంది. మిగిలిన పార్టీలకు ఏమేర ఓట్లు పడతాయోనన్న చర్చ జోరుగా సాగుతుంది. బరిలో నిలిచిన అభ్యర్థుల భవితవ్యం ఈవీఎం బాక్సులలో నిక్షిప్తం కాగా.. ఈనెల 3న ఫలితాలు వెల్లడించిన తర్వాత కూకట్‌పల్లి బాద్‌షా ఎవరో తేలనుంది.